www.nagaranijam.com PRGI/RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు :
☎ 82474 67562
Email Id : nagaranijam@gmail.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక



| సంపుటి : 14 | సంచిక : 73 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 5,శుక్రవారం,జూన్, 2026 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 14 | Issue : 73 | Rangareddy | Editor : Aela.Purushotham | 5,Friday,June,2026 | Pages : 4+ | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

# గుడ్డెం దొడ్డి పంపుహౌస్‌ను పరిశీలించిన ముఖ్యమంత్రి

## జిల్లా ప్రాజెక్టులపై ఫోటో ఎగ్జిబిషన్, పీపిటి ప్రజెంటేషన్.

## సీఎం పర్యటనకు భారీ బందోబస్తు

ధరూర్,జూన్,4(నగరనిజం): జూరాల ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ద్వారా చేపట్టిన జవహర్ నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన గుడ్డెం దొడ్డి జలాశయం సామర్థ్యాన్ని 11 లేదా15 టీఎంసీలకు పెంచాలని స్థానిక ప్రజా ప్రతినిధులు, ఇరిగేషన్ శాఖ అధికారుల ప్రతిపాదనల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం పంపు హౌస్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ అధికారులు ముఖ్యమంత్రికి జిల్లాకు అవసరమైన నీటి వనరుల సామర్థ్యం పెంపునకు అవసరమైన ప్రతిపాదనలను వివరించారు. ముఖ్యంగా గూడెం దొడ్డి ప్రాజెక్టు 15 టిఎంసిలకు పెంచడం, ర్యాలంపాడు సీపేజీ సమస్యను పరిష్కరించి నాలుగు టీఎంసీల నీటి స్టోరేజ్ నిలువ చేసే విధంగా చర్యలు చేపట్టాల్సి ఉందని అలాగే మల్లమ్మ కుంట భూసేకరణ పనులను చేపట్టాల్సిందని తెలియజేశారు.ఈ సందర్భంగా ధరూర్ మండలంలోని గుడ్డెం దొడ్డి రిజర్వాయర్ వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్ద గురువారం సాయంత్రం 4:30 ప్రాంతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పీ శ్రీనివాసరావు, గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, తదితరులు బొకేలు, మొక్కలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అక్కడి నుంచి సీఎం రోడ్డు మార్గంలో జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన స్టేజ్1 గుడ్డెం దొడ్డి పంపు హౌస్ వద్దకు చేరుకొని మంత్రులతో కలిసి జోగులాంబ గద్వాల జిల్లాలోని నీటి పారుదల ప్రాజెక్టులపై పిపిటి ద్వారా సమీక్ష నిర్వహించారు. అంతకుముందు జిల్లా ప్రాజెక్టుల గురించి ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను తిలకించారు. అనంతరం తిరిగి వెళ్లే సమయంలో సీఎం కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులకు, మీడియా ప్రతినిధులకు అభివాదం చేస్తూ కరచాలనం చేశారు. ఈ సందర్భంగా అభిమానులు సీఎంకు పుష్పగుచ్చాలు, శాలువాలు, జ్ఞాపికలు అందజేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రత చర్యలతో పాటు, పకడ్బందీ ఏర్పాట్లు చేసి స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారుల సహకారం, సమన్వయంతో ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసినట్లు గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, పశు సంవర్ధక, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, కర్నాటక మంత్రి బోసురాజు, గద్వాల, అలంపూర్ శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, విజయుడు, రాష్ట్ర వాల్మీకి అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, గొర్రెలు, మేకలు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ సరిత, అదనపు కలెక్టర్ మధుమోహన్, ఆర్డీవో శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, డీసీసీ అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ సీఈ రహీముద్దీన్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, నేతలు, తదితరులు పాల్గొన్నారు.





## తెలంగాణలో ఎంజీ మోటార్

## 'ఎంజీ మజెస్టర్ 4ఎక్స్2'


## ఎస్‌యూవీ ఎల్బీనగర్ ఆవిష్కరణ

### ముఖ్యఅతిథిగా ఎల్బీనగర్ ఏసిపి కృష్ణయ్య గౌడ్



ఎల్బీనగర్; జూన్, 4 (నగరనిజం): తెలంగాణలో ఎంజీ మోటార్ తన అత్యాధునిక ప్రీమియం ఎస్‌యూవీ "ఎంజీ మజెస్టర్ 4ఎక్స్2" మోడల్‌ను ర్రూ మోటార్స్ ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరించింది. ఈ సందర్భంగా వాహన ప్రత్యేకతలను కంపెనీ ప్రతినిధులు వివరించారు.అత్యాధునిక సాంకేతికత, శక్తివంతమైన పనితీరు, ఆకర్షణీయమైన డిజైన్‌తో రూపొందించిన ఈ ఎస్‌యూవీ ప్రారంభ ధర రూ. 40.99 లక్షలు (ఎక్స్‌షోరూమ్)గా నిర్ణయించారు. 2.0 లీటర్ డీజిల్ ఇంజిన్‌తో కూడిన ఈ వాహనం 215.5 పీఎస్ శక్తి, 478.5 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుందని తెలిపారు.ఈ మోడల్‌లో 5046 మి.మీ పొడవు, 2016 మి.మీ వెడల్పు, 1870 మి.మీ ఎత్తుతో పాటు 2950 మి.మీ వీల్‌బేస్ ఉండటం వల్ల విశాలమైన అంతర్గత స్థలం లభిస్తుందని పేర్కొన్నారు. 10 అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, 12.3 అంగుళాల డిజిటల్ డ్రైవర్ డిస్‌ప్లే, 220 వోల్ట్ పవర్ అవుట్‌లెట్, పానోరమిక్ సన్‌రూఫ్ వంటి ఆధునిక సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి.అదనంగా, ఏ డి ఏ ఎస్ లెవల్-2 భద్రతా సాంకేతికత, బహుళ ఎయిర్‌బ్యాగ్‌లు, 360 డిగ్రీల కెమెరా, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్ వంటి భద్రతా ఫీచర్లు వాహనానికి మరింత ప్రత్యేకతను తీసుకువచ్చాయి.ఈ సందర్భంగా (పిపిఎస్) మోటార్స్ ప్రతినిధులు మాట్లాడుతూ, ప్రీమియం ఎస్‌యూవీ విభాగంలో ఎంజీ మజెస్టర్ వినియోగదారుల అంచనాలను మించేలా ఉంటుందని, ఆధునిక సాంకేతికతతో పాటు సౌకర్యం, భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. తెలంగాణ మార్కెట్‌లో ఈ వాహనానికి మంచి స్పందన లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.





నగరనిజం

5 శుక్రవారం, జూన్ 2026

# జిల్లాలోనే ' కర్ణంగూడను ' ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి






- రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలి
- గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను పునఃప్రారంభించాలి
- గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసే బాధ్యత నాదే..
- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి
- ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక గ్రామసభలో కలెక్టర్ పిలుపు

**ఇబ్రహీంపట్నం, జూన్ 4 ( నగరనిజం ) :** జిల్లాలోనే కర్ణంగూడ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం ఇబ్రహీంపట్నం మండలం కర్ణంగూడ గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామస్థులతో నేరుగా మమేకమయ్యారు. గ్రామాభివృద్ధి, వ్యవసాయం, పారిశుధ్యం, విద్య, మౌలిక సదుపాయాలు, ఓటరు జాబితా పునర్విమర్శ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... వాతావరణ శాఖ అంచనాల ప్రకారం ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు. వర్షాలు ఆలస్యంగా ప్రారంభమయ్యే పరిస్థితులు ఉన్నందున రైతులు వ్యవసాయ శాఖ సూచనల మేరకు పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు. అధిక నీటి అవసరమున్న వరి సాగుపై జాగ్రత్తగా నిర్ణయం తీసుకోవాలని పేర్కొన్నారు. వర్షాకాలంలో నీటి కాలుష్యం, దోమల వ్యాప్తి, అంటువ్యాధుల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. చెత్తాచెదారం పేరుకుపోకుండా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, ప్రతి కుటుంబం ఆరోగ్య రక్షణకు సహకరించాలని కోరారు. వర్షాలు ప్రారంభమైన వెంటనే గ్రామంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని, ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను సంరక్షించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని తెలిపారు. ప్రతి ఇంటిలో తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని సూచించిన కలెక్టర్, తడి చెత్తతో సేంద్రియ ఎరువు తయారు చేయవచ్చని, పొడి చెత్తను రీసైక్లింగ్ ద్వారా తిరిగి వినియోగించవచ్చని తెలిపారు. గ్రామస్థుల అభ్యర్థన మేరకు చెత్త సేకరణ డబ్బాలను అందజేస్తామని, వాటిని సక్రమంగా వినియోగించి జిల్లాకు ఆదర్శంగా నిలవాలని కోరారు. నెల రోజుల తర్వాత గ్రామంలోని ఘన వ్యర్థాల నిర్వహణ పరిస్థితిని పరిశీలిస్తామని స్పష్టం చేశారు.

గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంపోస్ట్ యూనిట్‌ను పూర్తి స్థాయిలో వినియోగించి సేంద్రియ వ్యర్థాలను ఎరువుగా మార్చాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులకు ఎరువుల పంపిణీ ప్రక్రియను మరింత పారదర్శకంగా, సులభతరంగా నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం మునుగోడు నియోజకవర్గంలో పైలట్ ప్రాజెక్టును అమలు చేస్తోందని అధికారులు వివరించారు. యూరియా, డీఏపీ తదితర ఎరువులను ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా మాత్రమే అందజేయనున్నట్లు తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్‌కు యాప్‌ను అనుసంధానం చేసినందున రైతులు తప్పనిసరిగా నమోదు పూర్తి చేసుకోవాలని సూచించారు. భూమి విస్తీర్ణం, సాగు చేస్తున్న పంటల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని, తప్పుడు వివరాలు నమోదు చేస్తే ఎరువుల కేటాయింపులో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టనున్న ప్రత్యేక ఓటరు జాబితా పునర్విమర్శ కార్యక్రమంలో ప్రతి అర్హుడి పేరు నమోదు అయ్యేలా ప్రజలు సహకరించాలని కలెక్టర్ కోరారు. అవసరమైన ధ్రువపత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూసూచించారు. కర్ణంగూడ ప్రభుత్వ పాఠశాల పునఃప్రారంభానికి గ్రామస్థులు ముందుకు రావాలన్నారు. గ్రామంలో మూతపడిన ప్రాథమిక పాఠశాలను తిరిగి ప్రారంభించేందుకు గ్రామస్థులు సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. చిన్నారులను దూర ప్రాంతాలకు పంపకుండా గ్రామంలోనే విద్య అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పాఠశాలకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు, అల్పాహారం, మధ్యాహ్న భోజనం తదితర సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అనంతరం డీసీపీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల్లో పెరుగుతున్న వాహనాల సంఖ్యకు అనుగుణంగా ప్రజలు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. తాగి వాహనం నడపడం, ట్రిపుల్ రైడింగ్ వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా కుటుంబ పోషకులు ప్రాణాలు కోల్పోతున్నారని, కుటుంబ సభ్యులు భద్రతా నిబంధనలు పాటించేలా చూసుకోవాలని కోరారు. యువతలో మాదకద్రవ్యాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల వినియోగం గమనిస్తే వెంటనే డయల్-100 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వంగేటి తిరుమల రెడ్డి, ఉపసర్పంచ్ రవీందర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సురేశ్ మోహన్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సురేష్, ఎంపీడీఓ ప్రమీల, వార్డు సభ్యులు, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, మహిళలు, రైతులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



# పర్యావరణాన్ని పరిరక్షించాలి

- జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా "



**రాయికల్ జూన్ 04 (నగర నిజం)** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు రాయికల్ తెలుగు పండితులు చెరుకు మహేశ్వర శర్మ అందించిన కవితపరివర్తన మానవాళికి రక్షణ కవచాలైన వృక్షాలను విచక్షణారాహిత్యంగా నరికివేస్తున్నాం ..,భూమిని వేడెక్కించి ఊపిరాడక చస్తున్నాం !, పర్యావరణ సంరక్షణ మరచి,విచ్చలవిడిగా ప్లాస్టిక్ రసాయనాల్ని వాడుతూ, ప్రకృతి ఆకృతిని ప్రశ్నార్థకం చేస్తున్నాం !! భూ,వాయు, జలాల్లో కాలుష్యం పెంచే కారకులమై జీవజాతుల మనుగడకు ముప్పుగా మారాం. !! పలుఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్నాం !! మనకోసం,మన భావితరాల మనుగడ కోసం మారుదాం , మనమంతా ,మన ప్రవర్తనలో పరివర్తన చూపుదాం !!కాలుష్య అంతానికి పంతంబూని, పర్యావరణ పరిరక్షణ బాధ్యతగా భావించి, నేల తల్లిని పచ్చటి మొక్కలతో నింపుదాం , ప్రకృతి రమణీయతను కాపాడి భావితరాల భవిష్యత్తుకు బాసటగా నిలుద్దాం.

# గుంతల రోడ్లుకు మరమ్మతులు చేపట్టండి



- ప్రజా సమస్యలపై దృష్టి పెట్టండి

**హైద్రాబాద్ (బడంగుపేట) జూన్ 4** యూ1। గుంతల రోడ్లుకు మరమ్మతులు చేపట్టాలని,ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని డిమాండ్ చేస్తూ బిజెపి రాష్ట్ర నేత కోలన్ శంకర్ రెడ్డి నేతృత్వం లో ప్రతి నిధుల బృందం జోనల్ కమిషనర్ చంద్రకళను కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం కోలన్ శంకర్ రెడ్డి మీడియా తో మాట్లాడుతూ జోనల్ లో రోడ్లున్ని గుంతలు గుంతలు గా మారి ప్రజలకు ఇబ్బంది కరంగామారాయన్నారు.బెంటనే రోడ్ల మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ లోని బడంగుపేట సర్కిల్ పరిధిలోని 60 వ డివిజన్ లో దాతునగర్, సాయి గణేష్ నగర్, సుభాష్ చంద్రబోస్ కాలనీ, సాయి కృప కాలనీ, జయభారత్ నగర్ ఆఫీసర్స్ కాలనీ లలోని గుంతలు గుంతలు గా మారిన రోడ్లు మరమ్మతులు చేయాలని, పార్క్ ఏరియా లో పండగల ఉత్సవాల కొరకు షెడ్ నిర్మాణం చేపట్టాలని , వీధి దీపాలు ఏర్పాటు, దోమల నివారణకు ఫాగ్ చేయాలని, తదితర అభివృద్ధి పనులు చేపట్టాలని కోరుతూ ఎంపీ ఈటల రాజేందర్ ఇచ్చిన వినతి పత్రాన్ని శంసాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ గారికి అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు సత్యప్రకాష్ జీ, గంగవరం సురేష్, జై కాంత్ గుప్తా, దినేష్ , తదితరులు పాల్గొన్నారు.

# అమీర్‌పేటలో భారీ అగ్నిప్రమాదం




**హైద్రాబాద్ జూన్ 4 ;**హైదరాబాద్ నగరంలో అమీర్‌పేటలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. మెట్రో పిల్లర్ నంబర్ 1043 వద్ద ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ రెండో అంతస్తులోని కేఎస్ఆర్ ఫ్యాషన్స్ దుకాణంలో మంటలు భారీగా ఎగిసి పడ్డాయి. ఫైర్? సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని 8 ఫైర్ ఇంజన్లతో మంటలు ఆర్పారు. ప్రమాద తీవ్రత అధికంగా ఉండటంతో కాంప్లెక్స్‌లోని ఇతర దుకాణాలకూ సైతం మంటలు వ్యాపించాయి. అప్రమత్తమైన పోలీసులు ఇతర దుకాణాల్లోని వారిని ఖాళీ చేయించారు. పోలీస్, ఫైర్, హైడ్రా, ఎస్డీఆర్?ఎఫ్, జీహెచ్? ఎంసీ సిబ్బంది ప్రమాద స్థలంలో సహాయక చర్యలు చేపట్టారు.ప్రమాదంలో భారీగానే ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తోంది.

# రాష్ట్రంలో ఇకపై సరికొత్త పరిమాణాల్లో 150ml , 200mlమద్యం సీసాలు

**హైదరాబాద్ జూన్ 4 :** రాష్ట్ర ఎక్సైజ్ శాఖ తీసుకున్న సరికొత్త నిర్ణయంతో మద్యం ప్రియులకు మంచి కిక్కు ఇచ్చింది. రాష్ట్రంలో ఇకపై సరికొత్త పరిమాణాల్లో 150ఎశ్రీ (మిల్లీలీటర్లు), 200ఎశ్రీమద్యం సీసాలు కూడా మార్కెట్లోకి అందుబాటులోకి రానున్నాయి. ఇప్పటివరకు ఉన్న నిబంధనల ప్రకారం కాకుండా, ఈ కొత్త సైజుల్లో మద్యం సీసాలను తయారు చేసేందుకు అనుమతి ఇవ్వాలంటూ పలు ప్రముఖ లిక్కర్ తయారీ కంపెనీలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. కంపెనీల అభ్యర్థనను పరిశీలించిన ఎక్సైజ్ శాఖ, పాత రూల్స్ను సవరిస్తూ తాజాగా అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.

## ధరల విధానంలో మార్పు లేదు

ఈ నూతన ఉత్తర్వులలో భాగంగా, కొత్త పరిమాణాల్లో




వచ్చే మద్యం బాటిళ్లకు సంబంధించి ఒక కేసులో (బాక్స్) ఖచ్చితంగా ఎన్ని సీసాలు ఉండాలి అనే ప్యాకింగ్ నిబంధనలను కూడా ఎక్సైజ్ శాఖ స్పష్టంగా ఖరారు చేసింది. అయితే, కొత్త సైజుల్లో మద్యం వస్తున్నప్పటికీ ధరల విషయంలో ఎలాంటి అదనపు మార్పులు ఉండబోవని.. ప్రస్తుతం మార్కెట్లో అమల్లో ఉన్న ధరల విధానమే ఈ కొత్త పరిమాణంలోని సీసాలకు వర్తించనుందని అధికారులు స్పష్టం చేశారు. కాగా, ప్ర స్తుతం ఆంధ్రప్రదేశ్లో 90ఎశ్రీ, 180ఎశ్రీ, 375ఎశ్రీ, 750ఎశ్రీ మరియు లీటర్ బాటిల్స్ విక్రయాలు సాగుతుండగా.. త్వరలోనే ఈ జాబితాలోకి 150ml, 200ఎశ్రీ సీసాలు కూడా చేరనున్నాయి.

# ప్రజాపాలన గ్రామ సభలకు సర్వం సిద్ధం.. గ్రామాల్లో విస్తృతంగా పర్యటించిన ఎంపీడీఓ జలేందర్ రెడ్డి





**వలిగొండ జూన్ 4( నగర నిజం ):**నాగారం, వర్కట్ పల్లి, జాలు కాల్వ గ్రామాల్లో ఏర్పాట్ల పరిశీలన - ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ పథకాలపై తమ అభిప్రాయాలు తెలియజేయాలని పిలుపు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామ సభలు 04-06-2026, 06-06-2026, 08-06-2026 మరియు 10-06-2026 తేదీలలో నిర్వహించబడనున్న నేపథ్యంలో, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీఓ శ్రీ జలెందర్ రెడ్డి నేడు నాగారం, వర్కట్ పల్లి మరియు జాలు కాల్వ గ్రామాలను సందర్శించారు.ఈ సందర్భంగా గ్రామస్తులతో ప్రత్యక్షంగా సమావేశమై, తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ మరియు అభివృద్ధి పథకాల గురించి అవగాహన కల్పించారు. అలాగే ఇప్పటివరకు లబ్ధిదారులు పొందిన ప్రయోజనాలు, పథకాల అమలు పరిస్థితులను పరిశీలించి ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ శ్రీ దశరథ నాయక్ , సబ్ ఇన్‌స్పెక్టర్ యుగెందర్ , మండల పంచాయతీ అధికారి వై. ప్రేమలత మండల విద్యాశాఖ అధికారి భాస్కర్ ఏపీఓ పరశురాములు ఏపీఎం, ఏఈ పంచాయతీ రాజ్ ఏఈ ఆర్‌డబ్ల్యూఎస్, ఏఈ హౌసింగ్ ఏఈ ఇరిగేషన్తో పాటు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా సంబంధిత గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై గ్రామ సభల నిర్వహణకు తమ సహకారాన్ని అందించారు.అధికారులు గ్రామ సభల నిర్వహణకు సంబంధించి అవసరమైన ఏర్పాట్లను పరిశీలించి, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ పథకాలపై తమ అభిప్రాయాలు, సమస్యలు మరియు సూచనలను తెలియజేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# నిర్వచన్ స్కూల్ ని ప్రారంభించిన మాజీ జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ మాజీ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి

**లింగోజిగూడ డివిజన్ జూన్ 4 (నగరనిజం) :** ఎల్బీనగర్ నియోజకవర్గం లింగోజిగూడ డివిజన్ శాతవాహన నగర్ రోడ్ నెంబర్ 1 లో అన్ని సౌకర్యాలతో నేడు ప్రారంభం జరుపుకున్న నిర్వచన్ స్కూల్ రెండవ బ్రాంచ్ ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి, శాతవాహన నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.మాజీ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ లింగోజిగూడ డివిజన్లో శాతవాహన నగర్ ప్రాంతమంతా అభివృద్ధి లేక కొంటుబడిందని గత ఐదు సంవత్సరాలు కార్పొరేటర్గా ఉండి ఈ కాలనీ అసోసియేషన్ సభ్యులు సహకారంతో ఎంతో అభివృద్ధి చేశానని ఆయన తెలిపారు. ఈ ప్రాంతంలో పిల్లల చదువు కోసం స్కూలు ప్రారంభం కావడం చాలా సంతోషకరమని ఆయన తెలిపారు. నిర్వచన్ స్కూల్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఇంతకుముందు బైరాములగూడలో మొదటి బ్రాంచ్ ని సక్సెస్ఫుల్గా రన్ చేస్తున్నామని అలాగే శాతవాహన నగర్ లో



కూడా రెండవ బ్రాంచ్ ని సక్సెస్ ఫుల్ గా రన్ చేయాలని దానికి కాలనీవాసులు సహకరించాలని వారు కోరారు. మన దేశంలో రాష్ట్రంలో డీజిల్ పెట్రోల్ ధరలు అధికంగా పెరగడం వలన దూరంగా ఉన్న స్కూళ్లకు వెళ్లడం వలన చదువుకునే పిల్లలకు చదువు మీద ఎక్కువగా ఇంట్రెస్ట్ ఉండదని అందుకు అనుగుణంగా చుట్టుపక్కల ఉన్న స్కూళ్లకు వెళ్లడం వలన పిల్లలకి ప్రయాణ భారం తగ్గించవచ్చని పిల్లల తల్లిదండ్రులకు ఖర్చు ఎక్కువగా ఉండదని పిల్లలు చదువుకోవడానికి సమయం ఉంటుందని ఆయన తెలిపారు.ప్రారంభమైన మా నిర్వచన్ స్కూల్లో ఎ ల్ కే జీ నుండి ఏడవ తరగతి వరకు ప్రారంభించాము మునుముందు పదవ తరగతి వరకు స్కూలు విస్తరిస్తామని ఎటువంటి భేదప్రాయాలు లేకుండా ఉపాధ్యాయులతో చక్కటి చదువుని, క్రీడలను నేర్పిస్తామని అందుకు చుట్టు ప్రక్కల ఉన్న కాలనీలు మాకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ నరేష్, ప్రిన్సిపల్ శ్వేత, టీచర్స్, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బి.యన్ రెడ్డి నగర్ జెసిబి & ట్రాక్టర్ ఓనర్ సమావేశం

- డీజిల్, స్పేర్ పార్ట్స్ ధరల పెరుగుదలతో రేట్ల పెంపు



**హస్తినాపురం జూన్ 4 (నగరనిజం)** బి.యన్.రెడ్డి నగర్ జెసిబి ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జెసిబి,ట్రాక్టర్ మరియు జెసిపి బ్రేకర్ అద్దె రేట్లను పెంచుతూ కీలక నిర్ణయం తీసుకున్నారు.డీజిల్, స్పేర్ పార్ట్స్ ధరలు, యంత్రాల నిర్వహణ వ్యయాలు పెరగడంతో రేట్ల సవరణ చేపట్టినట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు.కొత్త రేట్లు జెసిబి : గంటకు రూ.1,300, కనీసం 3 గంటలు. మూడు గంటలకు రూ.3,600, ట్రాక్టర్ : రోజుకు రూ.3,200, ఝశ్రీట ఋఎ కు రూ.2,200, జెసిబి బ్రేకర్ : గంటకు రూ.1,800, కనీసం 3 గంటలు. మూడు గంటలకు రూ.6,000 పెంచామని తెలిపారు. ఈ సందర్భంగా జెసిబి యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, డీజిల్, స్పేర్ పార్ట్స్ మైంటెనెన్స్, ఖర్చులు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో యజమానులు తీవ్ర ఆర్థిక భారం ఎదుర్కొంటున్నారని ,పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రేట్ల పెంపు నిర్ణయం తీసుకున్నామని చెప్పారు.బిల్డింగ్ కాంట్రాక్టర్స్ , కొత్త గృహాల నిర్మాణదారులు, అలాగే +నవీజ పరిధిలో జెసిబి, ట్రాక్టర్ సేవలను వినియోగించే వారు కొత్త రేట్లకు సహకరించాలని కోరారు.సమావేశంలో పాల్గొన్న అసోసియేషన్ ప్రతినిధులు ఈ కొత్త రేట్లు తక్షణమే అమలులోకి వస్తాయని ప్రకటించారు.ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు ఏ శ్రీనివాస్ రెడ్డి, జెసిబి అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ మధుకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కే జంగయ్య యాదవ్, ట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు కే యాదయ్య, జనరల్ సెక్రెటరీ బి పాండు యాదవ్, ఉపాధ్యక్షులు టి రాజేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు: ఏ నవీన్ రెడ్డి, సతీష్, ఏ యాదయ్య, కే జగదీష్, బి.లాల్, ఎస్ శ్రీశైలం, కే గోవింద్, బి శేఖర్, వి రాములు, వి వెంకటేష్, మన్యం, ఏ.మల్లేష్, జి వెంకటేష్, బి. శివ బి.యన్.రెడ్డి, ఎల్బీనగర్, బాలాపూర్, కర్మన్ఘాట్, నాగోల్, చింతలకుంట తుర్కయంజాల్ , ఉప్పల్ , రామంతాపూర్ , మేడిపల్లి , హయత్నగర్ , పెద్ద అంబర్పేట్ , కుంట్లూర్, సైదాబాద్, మలక్పేట్, ముసరాంబాగ్, దిల్సుక్నగర్, కొత్తపేట్ ప్రాంతాలకు చెందిన యూనియన్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎయిర్‌పోర్టులో విదేశీ ప్రయాణికుడికి ఎబోలా వైరస్ ?..



**హైద్రాబాద్ జూన్4 :** ఎయిర్‌పోర్టులో విదేశీ ప్రయాణికుడికి ఎబోలా వైరస్ హిస్టరీ ఉన్నట్లు గుర్తించారు. సూడాన్ దేశానికి చెందిన మహమ్మద్ అనే ప్రయాణికుడు శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్నాడు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్క్రీనింగ్‌లో ఈ ప్రయాణికుడికి గతంలో ఎబోలా వైరస్ హిస్టరీ ఉన్నట్లు గుర్తించారు. ఎబోలా లక్షణాలు ఉండటంతో అధికారులు ఆ వ్యక్తిని గాంధీ ఆసుపత్రి ఐసోలేషన్?కు తరలించారు. శాంపిల్స్? సేకరించి సీసీఎంబీ పంపించినట్లు గాంధీ ఆస్పత్రి వైద్యులు తెలిపారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం





- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- శంషాబాద్ జోన్ ఆధ్వర్యంలో ముగిసిన స్పోర్ట్స్ సమ్మర్ క్యాంప్ 2026
- ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, జోనల్ కమీషనర్ చంద్రకళ

**రాజేంద్రనగర్, జూన్ 4 (నగరనిజం ప్రతినిధి):**క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అభిప్రాయపడ్డారు. యువకులు క్రీడల్లో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.... క్రీడల అభివృద్ధి కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని చెప్పారు. గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ శంషాబాద్ సర్కిల్ పరిధిలోని హై స్కూల్ మైదానం వేదికగా శంషాబాద్ జోనల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మర్ స్పోర్ట్స్ క్యాంప్ -2026 వేడుకలు గురువారం నాటితో ముగిసాయి. ముగింపు వేడుకకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ మేరకు శంషాబాద్ జోనల్ కమీషనర్ చంద్రకళ తో కలిసి విజేతలకు బహుమతులు అందజేశారు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడిన ప్రకాష్ గౌడ్..... తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన తెలంగాణ రైసింగ్ మరియు 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శంషాబాద్ జోనల్ ఆధ్వర్యంలో సమ్మర్ స్పోర్ట్స్ మీట్ -2026 వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. స్పోర్ట్స్ మీట్ వేడుకలను ఘనంగా నిర్వహించిన జోనల్ కమీషనర్ చంద్రకళ తోపాటు జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బందిని ప్రకాష్ గౌడ్ అభినందించారు. క్రీడలతో మానసిక ప్రశాంతత లభిస్తుందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో క్రీడల అభివృద్ధి కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని ఆయన వివరించారు. యువత క్రీడారంగంలో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మంచి క్రీడాకారులుగా ప్రతిభ కనబరిచి ఇటు రాష్ట్రానికి అటు దేశానికి పేరు తేవాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు. స్పోర్ట్స్ మీట్ లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులను ప్రకాష్ గౌడ్ అభినందించారు. శంషాబాద్ జోనల్ కమీషనర్ చంద్రకళ మాట్లాడుతూ.... తెలంగాణ రైజింగ్ మరియు 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు సమ్మర్ స్పోర్ట్స్ మీట్ ను నిర్వహించడం జరిగిందన్నారు. శంషాబాద్ హైస్కూల్ మైదానం లో ఏప్రిల్ 25 నుండి మే 31 వరకు ఈ క్రీడా పోటీలను నిర్వహించడం జరిగిందని చంద్రకళ వివరించారు. క్రీడా పోటీల్లో రాణించి విజయం సాధించిన క్రీడాకారులను చంద్రకళ అభినందించారు. ఇది స్ఫూర్తితో భవిష్యత్తులో క్రీడారంగంలో రాణించాలని ఆమె క్రీడాకారులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ జోనల్ కమీషనర్ చంద్రకళ, డిప్యూటీ కమీషనర్ సుమన్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఆర్ గణేష్ గుప్తా, శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి, బాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు మహమ్మద్ జహంగీర్ ఖాన్, మేకల వెంకటేష్ ముదిరాజ్, వై.కుమార్, మాజీ ఎంపిటిసి జ్ఞానేశ్వర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలి పరిశుభ్రతతోనే రోగాలకు చెక్ సర్పంచ్ వెంకటేష్ గౌడ్.

**మొయినాబాద్, జూన్ 04 (నగర నిజం):** గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని వర్షాకాల సీజన్లో రోగాల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని గ్రామసభలో గ్రామ సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్ గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గురువారం 99 రోజుల ప్రణాళికలో భాగంగా బాకారం జాగీర్ గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్ అధ్యక్షతన గ్రామ కార్యదర్శి శివశంకర్ గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతను ఏర్పాటు చేసుకోవాలని అలాగే పరిసర ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని వచ్చేది వర్షాకాలం సీజన్ కావడంతో రోగాల బారిన పడకుండా ఇంటి చుట్టుపక్కల పరిసరాల ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీరు నిలిచే ప్రాంతాలలో వ్యర్థ పదార్థాలను




వేయకూడదని వారు సూచించారు. అనంతరం (ఎస్.ఐ.ఆర్2026) కార్యక్రమంపై సమక్ష నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు జాబితాలో పేరు నమోదు చేసుకుని చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో ఉన్న రైతులు ఒక్క గుంట భూమి ఉన్న కూడా తప్పనిసరిగా రైతు రిజిస్ట్రేషన్లు నమోదు చేసుకొని ఫార్మర్ ఐడి కార్డును పొందాలని ఆయన తెలిపారు ఒక గ్రామంలో నమోదు కాని రైతులు ఎవరైనా ఉంటే త్వరితరగ ఈ యొక్క ప్రక్రియను పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుభాష్ చంద్రబోస్ రెడ్డి, వార్డు సభ్యులు కొంతం నాగేశ్వర్ రెడ్డి, బందీ అనిల్ కుమార్, ఉపేందర్ యాదవ్, కొండకల్ల రవి, కొండకల్ల అమృతఎల్లయ్య, దినేష్ రెడ్డి, మరియు రాఘవరెడ్డి, శ్రీకాంత్,మహేందర్, హై స్కూల్ హెడ్మాస్టర్ భాస్కర్ రెడ్డి, అంగన్వాడి టీచర్లకు వనజ, నిర్మల, ప్రేమలత, మీనాక్షి, మంజుల, మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ విమానాశ్రయంలో సూడాన్ దేశస్థుడికి ఎబోలా వైరస్ లక్షణాలు

- సూడాన్ నుండి హైదరాబాద్ వచ్చిన మహమ్మద్ యోహ్యా యాగోబ్
- ప్రయాణికుడికి ఎబోలా హిస్టరీ ఉండడంతో శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుండి హుటా హుటిన గాంధీ ఆస్పత్రికి తరలింపు




**రాజేంద్రనగర్, జూన్ 4 (నగరనిజం ప్రతినిధి):** సూడాన్ నుండి హైదరాబాద్ వచ్చిన ఓ ప్రయాణికుడికి ఎబోలా వ్యాధి హిస్టరీ ఉండడంతో కలకలం రేపింది. దీంతో శంషాబాద్ విమానాశ్రయంలో అప్రమత్తమైన వైద్య ఆరోగ్యశాఖ అధికారులు.... అతన్ని వెంటనే హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రి ఐసోలేషన్ వార్డు కు తరలించారు. కలకలం రేపిన ఈ ఘటన శంషాబాద్ విమానాశ్రయంలో గురువారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే....మహమ్మద్ యోహ్యా యాగోబ్ అనే ఓ ప్రయాణికుడు గురువారం తెల్లవారుజామున 3 గంటలకు సూడాన్ నుండి ఇథియోపియా విమానం(ఇటీ682) లో హైదరాబాద్ వచ్చాడు. అయితే ఎబోలా వ్యాధి దిన దినానికి పంజా విసురుతుండడ ంతో భారత ప్రభుత్వం అప్రమత్తమయింది. ఈ మేరకు దేశవ్యాప్తంగా అన్ని విమానాశ్రయాల్లో అధికారులను అప్రమత్తం చేసింది. విదేశాల నుండి భారత్ కు వచ్చే ప్రయాణికులకు ఎబోలా వ్యాధి నిర్ధారణ కోసం స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ నేపథ్యంలో శంషాబాద్ విమానాశ్రయంలో విదేశాల నుండి వచ్చే ప్రయాణికులకు స్క్రీనింగ్ టెస్టులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం తెల్లవారుజామున 3 గంటలకు సూడాన్ నుండి ఇథియోపియా విమానం లో హైదరాబాద్ వచ్చిన మహమ్మద్ యోహ్యా యాగోబ్ అనే ప్రయాణికుడికి స్క్రీనింగ్ టెస్ట్ లు నిర్వహించారు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు. అయితే స్క్రీనింగ్ టెస్టుల్లో సదరు ప్రయాణికుడికి ఎబోలా హిస్టరీ ఉండడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమయ్యారు. వెంటనే అతన్ని ప్రత్యేక ఆంబులెన్స్ లో హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రి ఐసోలేషన్ వార్డుకు తరలించి చికిత్స అందిస్తున్నారు. సుడాన్ దేశస్థుడికి ఎబోలా వ్యాధి హిస్టరీ ఉన్నట్లు నిర్ధారణ కావడంతో ఈ ఘటన కలకలం రేపింది. అతనితో పాటు అదే విమానంలో ప్రయాణించిన ప్రయాణికులు కలవర పాటుకు గురయ్యారు.





## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య: సింగరావుపేట, శ్రీరాంనగర్ గ్రామాలలో 'బడి-బాట'

**రాయికల్ జూన్ 04 (నగర నిజం)**జగిత్యాల జిల్లా రాయికల్ మండలం, అల్లీపూర్ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'బడి-బాట' కార్యక్రమం అల్లీపూర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఉత్సాహంగా సాగింది. గురువారం నాడు పాఠశాల ఉపాధ్యాయుల బృందం సింగరావుపేట, శ్రీరాంనగర్ గ్రామాలలో ఇంటింటికీ తిరుగుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గ్రామ కూడలిలో పాఠశాల ప్రచార ఫ్లెక్సీ ఏర్పాటు చేసారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయికి దీటుగా



అందుతున్న విద్య బోధన ను వారు వివరించారు.ప్రభుత్వ పాఠశాలల్లో లభించే ముఖ్యమైన వసతులు: విశాలమైన తరగతి గదులు, ఆటస్థలంనైపుణ్యం కల్గిన ఉపాధ్యాయులచే విద్య బోధన ఆధునిక సాంకేతికతతో కూడిన డిజిటల్ విద్యాబోధన సైన్స్ ప్రయోగాలు చేసుకోవడానికి అధునాతన ల్యాబ్ సౌకర్యం ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ విద్యార్థుల ఆరోగ్య రక్షణ కోసం ఉదయం పూట అల్పాహారం, మధ్యాహ్న భోజన వసతిపాఠశాలలో చేరిన విద్యార్థులకు ప్రత్యేక 'వెల్కమ్ కిట్' అందజేతఉచితంగా లభించే ఈ అద్భుతమైన సదుపాయాలను, నాణ్యమైన విద్యను తల్లిదండ్రులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఉపాధ్యాయులు కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల స్థానిక సర్పంచ్ ఉపాధ్యాయులు గుర్రం శ్రీనివాస్, వసంతరావు, జీవన్ రెడ్డి, కృష్ణప్రసాద్, మల్లారెడ్డి తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.



# కన్ను పడిందో.....ఖరీదైన బైకు మాయం

- శంషాబాద్‌లో అంతర్ రాష్ట్ర బైకు దొంగ అరెస్టు
- మహబూబ్ నగర్ కు చెందిన విశ్వకర్మ మోహన్ కుమార్ అలియాస్ ఉండే కోడి మోహన్ అరెస్ట్
- ఎనిమిది లక్షల విలువచేసే ఖరీదైన నాలుగు బైకులు స్వాధీనం
- నిందితుడి ఆట కట్టించిన శంషాబాద్ ఆర్జీఐఏ క్రైమ్ పోలీసులు
- శంషాబాద్‌లో చోరీకి గురైన రాయల్ ఎన్ఫీల్డ్ హంటర్ 350 కేసును చేదించిన పోలీసులు
- మీడియాకు వివరాలు వెల్లడించిన డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్





**రాజేంద్రనగర్, జూన్ 4 (నగరనిజం ప్రతినిధి):** ఖరీదైన బైకులను క్షణాల్లో మాయం చేసే అంతరాష్ట్ర బైకు దొంగ ఆట కట్టించారు శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ క్రైమ్ పోలీసులు. మహబూబ్ నగర్ ప్రాంతానికి చెందిన నిందితుడు విశ్వకర్మ మోహన్ అలియాస్ ఉండే కోడె మోహన్ (32) ను అరెస్టు చేసిన పోలీసులు.... అతని వద్ద నుండి ఎనిమిది లక్షల విలువచేసే నాలుగు ఖరీదైన బైకులను స్వాధీనం చేసుకు న్నారు. ఈ మేరకు గురువారం సాయంత్రం ఒక ప్రకటనలో మీడియాకు వివరాలు వెల్లడించారు శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్. డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ కథనం ప్రకారం.... మహబూబ్ నగర్ జిల్లా భగీరథ కాలానికి చెందిన నిందితుడు విశ్వకర్మ మోహన్ కుమార్ అలియాస్ ఉండే కోడె మోహన్ (32) జల్సాల కోసం దొంగగా మారాడు. ఈ మేరకు ఖరీదైన బైకులను క్షణాల్లో మాయం చేయడం హాబీగా పెట్టుకున్నాడు. ఈ క్రమంలో 4 రోజుల క్రితం శంషాబాద్ లోని ఓ బైక్ షోరూం వద్ద షోరూం సిబ్బందిని ఏ మార్చి ఖరీదైన రాయల్ ఎన్ ఫీల్డ్ బైకుతో ఉడాయించాడు నిందితుడు. షోరూం సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదు మేరకు డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో రంగంలోకి దిగిన క్రైమ్ పోలీసులు.... ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపి నిందితుడి ఆట కట్టించారు. ఈ మేరకు నిందితుడు విశ్వకర్మ మోహన్ కుమార్ ను అరెస్టు చేసి తమదైన శైలిలో విచారించడంతో విశ్వకర్మ మోహన్ కుమార్ చోరీల బాగోతం వెలుగు చూసింది. నిందితుడు అంతర్ రాష్ట్ర బైక్ దొంగగా పోలీసులు నిర్ధారించారు. ఈ మేరకు విశ్వకర్మ మోహన్ కుమార్ అలియాస్ ఉండే కోడె మోహన్ ను అరెస్టు చేసిన శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ పోలీసులు.... నిందితుడు వద్ద నుండి నాలుగు ఖరీదైన బైకులను స్వాధీనం చేసుకున్నారు. వీటిలో ఒకటి ఇటీవల శంషాబాద్ లో చోరీకి గురైన రాయల్ ఎన్ఫీల్డ్ హంటర్ 350(టీ.ఎస్ 07, కే.సీ 3040) తో పాటు కర్ణాటకలోని రాయచూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీకి గురైన రాయల్ ఎన్ఫీల్డ్ మోటార్ సైకిల్ ( కే.ఎ 36,హెచ్.జి 8211), ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని కర్నూలు పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీకి గురైన పల్సర్ మోటార్ సైకిల్ (ఏపీ 40,హెచ్. ఎస్ 0916), ఆదోని పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీకి గురైన రాయల్ ఎన్ఫీల్డ్ హంటర్ 350 ( ఏపీ 40,హెచ్.టి 1276) బైకులు ఉన్నట్లు డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ మీడియాకు వెల్లడించారు. నిందితుడు విశ్వకర్మ మోహన్ జల్సాల కోసం ఖరీదైన బైకులను చోరీ చేయడం లక్ష్యంగా పెట్టుకొని అంతర్ రాష్ట్ర దొంగగా మారాడని ఆయన తెలిపారు. బైకు చోరీలకు సం బంధించి నిందితుడి పై మరింత లోతుగా దర్యాప్తు జరపను న్నట్లు డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ ప్రకటించారు.

## రెండు బైక్ లను దౌర్జన్యంగా తీసుకువెళ్లిన సత్తార్ పై చర్యలు చేపట్టాలి

- తమకు న్యాయం చేయాలని విశ్వనాథ్ పూర్ గ్రామానికి చెందిన శ్రీకాంత్ విజ్ఞప్తి..




**నగర నిజం తాండూర్ ప్రతినిధి జూన్ 4:** వికారాబాద్ జిల్లా యాలాల మండలం విశ్వనాథ్ పూర్ గ్రామానికి చెందిన శ్రీకాంత్ పాలవ్యాపారం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. తన దగ్గర ఉన్న ఒక ఆవు, ఒక బర్రె అమ్మేందుకు ధారూర్ కి చెందిన సత్తార్ ని కలిశారు. అయితే ఆయన తక్కువ ధరకు అవును, బర్రెను అడిగినందుకు సత్తార్‌కు అమ్మడానికి నిరాకరించారు. అదే తరుణంలో మరో వ్యక్తికి ఆవు, బర్రెని ఎక్కువ ధరకు శ్రీకాంత్ అమ్మేశాడు. అయితే.. ధారూర్ కి చెందిన సత్తార్ నాకు అమ్మకుండా.. నిరాకరించినందుకు వేరే వ్యక్తికి ఎలా అమ్ముతావని దౌర్జన్యంగా మూడు నెలల క్రితం హెచ్ ఎఫ్ డిలక్స్ మోటార్ సైకిల్, మా బావకు చెందిన యునికార్న్ మోటార్ సైకిల్ లను దౌర్జన్యంగా తీసుకువెళ్లాడు. ఈ విదంగా రెండు బైక్ లను దౌర్జన్యంగా తీసుకువెళ్లిన సత్తార్ పై చర్యలు చేపట్టి తమకు న్యాయం చేయాలని విశ్వనాథ్ పూర్ గ్రామానికి చెందిన శ్రీకాంత్ విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జన్మదిన వేడుకలు

- జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన యాలాల మండల కాంగ్రెస్ నాయకులు



**నగర నిజం తాండూర్ ప్రతినిధి జూన్ 4::::**తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం వికారాబాద్ జిల్లాతో పాటు, తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఆయన అభిమానులు, రాజకీయ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలియజేశారు. జనహృదయ నేత, రైతు జనబాంధవుడు, ప్రజాస్వామ్య పరిరక్షకుడు, రాష్ట్ర శాసనసభ స్పీకర్, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ని యాలాల మండలానికి చెందిన కాంగ్రెస్ నేతలు కలిసి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. శాసనసభ స్పీకర్‌గా ఆయన ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ.. ప్రజలకు సేవ చేయాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో యాలాల మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు అయ్యాగాళ్ళ బీమయ్య, మాజీ అధ్యక్షులు శంకరప్ప, పగిడి పల్లి నర్సిములు, గంగా సాగర్ నర్సిములు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## సమస్యలేమున్నా గ్రామపంచాయతీలో తెలియజేయండి

- దావూద్ గూడ గ్రామ సర్పంచ్ హనుమంతు నాయక్



**కందుకూరు జూన్ 04, (నగరనిజం) :** గ్రామపంచాయతీ పరిధిలో సమస్యలే మున్నా గ్రామపంచాయతీలో తెలియజేయాలని గ్రామ సర్పంచ్ హనుమంతు నాయక్ పేర్కొన్నారు. కందుకూరు మండల పరిధిలోని దావూద్ గూడ గ్రామంలో రాబోయే వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామ ఉపసర్పంచ్ తేజా నాయక్ తో కలిసి ప్రజలకు పలు సూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నీరునిల్వ లేకుండా పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. పరిసరాల్లో మురుగునీరు నిలిస్తే దోమలు ఎక్కువై వ్యాధులు వస్తాయని ఆయన తెలిపారు. డ్రైనేజీ కాలువల్లో చెత్త వేయకుండా చెత్త టాక్టర్ కు చెత్త అందించాలని తెలిపారు. గ్రామంలో ఉన్న విద్యుత్ స్తంభాలకు ఎక్కడైనా వైర్లు దెబ్బతిన్నట్టు కనిపిస్తే సమా చారం అందించాలని వారు తెలిపారు. ముఖ్యంగా చిన్నపిల్లలు వృద్ధుల ఆరోగ్యలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వారు సూచించారు. ముఖ్యంగా వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండీ గ్రామ పరిశుభ్రత ఆరోగ్య పరిరక్షణకు సహకరించాలని గ్రామపంచాయతీ తరఫున కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వి రవీందర్ నాయక్, ఎం చిన్న నాయక్, కందుకూరు ఏఈ సతీష్ రెడ్డి, కందుకూర్ పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మైతాపూర్‌లో యువతి మృతి.. కేసు నమోదు

**రాయికల్, జూన్ 04 (నగర నిజం)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మైతాపూర్ గ్రామానికి చెందిన పుట్ట దేవక్క (21) మృతి చెందడం గ్రామంలో విషాదాన్ని నింపింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం, ఆమె కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు తెలిసింది. గురువారం గ్రామ శివారులో దేవక్క మృతదేహాన్ని గమనించిన స్థానికులు వెంటనే కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించి విచారణ చేపట్టారు. మృతురాలి వరుసకు కోడలైన మేదరి స్రవంతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాయికల్ ఏఎస్ఐ దేవేందర్ తెలిపారు. మృతికి గల కారణాలపై అన్ని కోణాల్లో విచారణ కొనసాగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## ఉపాధి కూలీలకు రోజుకూలి రూ.800 ఇవ్వాలి

- వ్యకాసం జిల్లా అధ్యక్షులు పి.అంజయ్య




**ఇబ్రహీంపట్నం, జూన్ 4 ( నగరనిజం ) :** ఉపాధి హామీ కూలీలకు రోజువారీ కూలి రూ.800 ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పి.అంజయ్య డిమాండ్ చేశారు. గురువారం యాచారం మండలం కొత్తపల్లి గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉపాధి హామీ కూలి రూ.800 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కూలీల పొట్టకొట్టే 2 సార్లు ఫోటో దింపే విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఉపాధి హామీని తీసివేసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని మండిపడ్డారు. మహాత్మాగాంధీ పేరుతో ఉన్న ఉపాధి హామీ 2005 చట్టాన్ని రద్దు చేసి జీరాంజీ చట్టం తేవడం ఏమిటని ప్రశ్నించారు. పెండింగులో ఉన్న బిల్లులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలకు సరైన సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జంగయ్య, యాదయ్య, క్రిష్ణ, యాదమ్మ, పద్మ, మంజుల, మాలతి, సౌందర్య, అనసూయ, చంద్రయ్య, అంజయ్య, కొండల్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి..



**నగర నిజం తాండూర్ ప్రతినిధి జూన్ 4::::** తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం వికారాబాద్ జిల్లాతో పాటు, తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఆయన అభిమానులు, రాజకీయ నాయకులు, కార్యకర్తలు మధ్యన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జన్మదినం పురస్కరించుకొని తాండూరు ప్రజాప్రతినిధులు,నాయకులతో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శాసనసభ స్పీకర్‌గా ఆయన ప్రజాస్వా మ్య విలువలను కాపాడుతూ.. ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో తాండూర్ కాంగ్రెస్ నేతలు తదితరులు ఉన్నారు.

# మెడినోవా వైద్యుల ఘనత





- మూడు సమస్యలు.. ఒకే శస్త్రచికిత్సతో పరిష్కారం

**మేడ్చల్, జూన్ 4 (నగర నిజం):** పుట్టుకతో వచ్చిన కిడ్నీ నిర్మాణ లోపంతో పాటు భారీ కిడ్నీ రాయి సమస్యతో బాధపడుతున్న యువకుడికి మేడ్చల్ పట్టణంలోని మెడినోవా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు విజయవంతంగా చికిత్స అందించి ఆరోగ్యవంతుడిగా మార్చారు. అత్యంత అరుదైన, క్లిష్టమైన ఈ కేసును సమర్థవంతంగా నిర్వహించి ఒకేసారి మూడు శస్త్రచికిత్సలు పూర్తి చేయడం విశేషంగా నిలిచింది. మేడ్చల్ జిల్లాకు చెందిన 37 ఏళ్ల నవీన్ చారి తీవ్ర ఎడమ వైపు నడుము, పొత్తికడుపు నొప్పులతో మెడినోవా ఆసుపత్రిని ఆశ్రయించారు. ఆసుపత్రి యూరాలజీ నిపుణుడు డాక్టర్ బి. నితేష్ నిర్వహించిన వైద్య పరీక్షల్లో రోగికి పుట్టుకతోనే ఎడమ మూత్రపిండం నుంచి మూత్రాశయానికి ఒకటి కాకుండా రెండు మూత్రనాళాలు ఉన్నట్లు గుర్తించారు. దీనివల్ల మూత్ర ప్రవాహానికి అడ్డంకి ఏర్పడినట్లు తేలింది. అదే సమయంలో ఎడమ మూత్రపిండంలో మూత్రాన్ని సేకరించే భాగాన్ని పూర్తిగా మూసివేసే భారీ స్టాగ్ హార్న్ రాయి కూడా ఉన్నట్లు నిర్ధారణ అయింది. రోగి పరిస్థితిని సమగ్రంగా పరిశీలించిన అనంతరం డాక్టర్ బి. నితేష్ నేతృత్వంలోని వైద్య బృందం సుదీర్ఘ శస్త్రచికిత్స నిర్వహించింది. ఓపెన్ పైలోలిథోటమీ, ఆండర్సన్-హైన్స్ పైలోప్లాస్టీ, డీజే స్టెంటింగ్ అనే మూడు కీలక శస్త్రచికిత్సలను ఒకేసారి విజయవంతంగా పూర్తి చేశారు. ఈ ప్రక్రియలో అదనంగా ఉన్న రెండో మూత్రనాళాన్ని తొలగించడంతో పాటు మూత్ర ప్రవాహానికి ఏర్పడిన అడ్డంకిని సరిచేసి, మూత్రపిండంలోని భారీ రాయిని కూడా తొలగించారు. శస్త్రచికిత్స అనంతరం రోగికి ప్రత్యేక వైద్య పర్యవేక్షణ, నొప్పి నియంత్రణ చికిత్స, అవసరమైన సంరక్షణ అందించారు. చికిత్సకు రోగి సానుకూలంగా స్పందించడంతో ఆరోగ్య పరిస్థితి గణనీయంగా మెరుగుపడి ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ బి. నితేష్ మాట్లాడుతూ, పుట్టుకతో వచ్చిన మూత్రపిండ నిర్మాణ లోపం, మూత్రనాళాల అడ్డంకి, భారీ కిడ్నీ రాయి వంటి మూడు క్లిష్ట సమస్యలు ఒకే రోగిలో కనిపించడం అత్యంత అరుదని తెలిపారు. సరైన నిర్ధారణ, సమయానుకూల శస్త్రచికిత్సల ద్వారా ఇటువంటి సమస్యలను విజయవంతంగా అధిగమించవచ్చని చెప్పారు. చికిత్స అనంతరం రోగి, ఆయన కుటుంబ సభ్యులు వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. సమస్య తీవ్రత తెలుసుకుని మొదట ఆందోళన చెందినప్పటికీ, వైద్యులు ఇచ్చిన భరోసాతో చికిత్స పొందామని చెప్పారు. క్లిష్టమైన యూరాలజీ శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహిస్తూ మెడినోవా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నాణ్యమైన వైద్య సేవలను అందిస్తోందని ఆసుపత్రి యాజమాన్యం పేర్కొంది. కిడ్నీ సంబంధిత అత్యాధునిక చికిత్సలు మేడ్చల్‌లోనే అందుబాటులో ఉన్నాయని ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించింది.

## అప్పుల భారం.. రాయికల్‌లో వ్యక్తి మృతి

**రాయికల్, జూన్ 4 (నగర నిజం)** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన ధనరేకుల రాజేష్ (37) మృతి చెందిన ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. మృతుడు వ్యవసాయం, గొర్రెల పెంపకం ద్వారా జీవనం సాగించేవాడు. ఈ క్రమంలో ఆర్థిక నష్టాలు ఎదురుకావడంతో రెండేళ్ల క్రితం ఉపాధి కోసం గల్ఫ్ దేశానికి వెళ్లాడు. అయితే అక్కడ కూడా ఆశించిన విధంగా ఉపాధి లభించకపోవడంతో ఆర్థిక ఇబ్బందు లు మరింత పెరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆర్థిక సమస్యలు, అప్పుల భారం కారణంగా కొంతకా లంగా తీవ్ర మనోవేదనకు గురైన రాజేష్, గతంలో కూడా తన ప్రాణాలకు హాని కలిగేలా ప్రయత్నించినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. అనంతరం జూన్ 3వ తేదీ రాత్రి ఇంట్లో కుటుంబ సభ్యులు విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో ఆయన గదిలోకి వెళ్లి తలుపులు వేసుకున్నాడు. అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు తలుపులు తెరవాలని కోరినా స్పందించకపోవడంతో కిటికీ ద్వారా లోపలికి వెళ్లి చూడగా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. మృతుడి భార్య ధనరేకుల లత ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు రాయికల్ ఎస్సై సుదీర్ రావు తెలిపారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకునేందుకు విచారణ కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ప్రతి కుటుంబం ఒక మొక్కను సంరక్షించే బాధ్యత తీసుకోవాలి

- **ఇబ్రహీంపట్నం మండల ఎంపీడీఓ ప్రమీల నాయక్**




**ఇబ్రహీంపట్నం, జూన్ 4 ( నగరనిజం ) :** ప్రతి కుటుంబం ఒక మొక్కను సంరక్షించే బాధ్యత తీసుకోవాలని ఎంపీడీఓ ప్రమీల నాయక్ సూచించారు. గురువారం ఇబ్రహీంపట్నం మండలం నెర్రపల్లి గ్రామంలో ప్రత్యేక గ్రామసభ ఎంపీడీవో ప్రమీల నాయక్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ గొడ్డెండ్ల హేమలత శ్రీహరి అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఇట్టి గ్రామసభలో పలు అంశాలపై చర్చించారు. సాల్విడ్ లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ గురించి గ్రామంలో ప్లాంటేషన్ గురించి త్రాగునీరు గురించి పారిశుద్ధ్యం గురించి ఉపాధి హామీ పనుల గురించి వ్యవసాయ పనుల గురించి జిపిడిపీ యాక్షన్ ప్లాన్ గురించి తడి చెత్త పొడి చెత్త సానిటరీ చెత్త ప్రత్యేక ప్రత్యేక జాగ్రత్త చెత్త గురించి ఇందిరమ్మ ఇండ్ల గురించి అర్హులైన వారి పెన్షన్ గురించి వివిధ అంశాలపై కులంకుశంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రతి ఇంటిలో తడి చెత్త, పొడి చెత్తను వేరువేరుగా సేకరించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని అన్నారు. చెత్తాచెదారం పేరుకుపోకుండా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు. ప్రతి కుటుంబం ఒక మొక్కను సంరక్షించే బాధ్యత తీసుకోవాలని కోరారు. అనంతరం సర్పంచ్ హేమలత శ్రీహరి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రామాన్ని పచ్చగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వేణుగోపాల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్, వార్డు సభ్యులు పద్మ, అఖిల, రేణుక, బాలయ్య, వివిధ శాఖల ఉద్యోగులు, ప్రధానోపాధ్యాయులు వేణుమాధవ్ రెడ్డి, పిఎస్సి డాక్టర్, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ అంగన్వాడి టీచర్, ఆశా వర్కర్, రైతులు, యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే వర్షాకాలంలో జాగ్రత్తలు తీసుకోవాలి

- **కౌన్సిలర్ జెర్కోని మమత రాజు**




**ఇబ్రహీంపట్నం, జూన్ 4 ( నగరనిజం ) :** రాబోయే వర్షాకాలంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కౌన్సిలర్ జెర్కోని మమత రాజు సూచించారు. గురువారం ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు స్థానిక కౌన్సిలర్ జెర్కోని మమత రాజు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.. రాబోయే వర్షాకాలంలో ప్రజలంతా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ తడి చెత్తను, పొడి చెత్తను వేరువేరుగా చేయాలని కోరారు. ప్రతి ఒక్కరూ వార్డు అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారిని శృతి, మాజీ కౌన్సిలర్ మంద సుధాకర్, కొండ్రు రవి, కొండ్రు మహేష్, షబ్బీర్, కొండ్రు ప్రభు, కొండ్రు విజయ్, శ్రీకాంత్, కొండ్రు వికాస్, వినోద్, రాజు, శివ, సందీప్, దయ, యుగేందర్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

# మంబాపూర్ గ్రామ సమస్యలను పరిష్కరించాలి





- **అధికారుల చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేదు**
- **అదనపు కలెక్టర్, అటవీ శాఖ అధికారులకు**

**గ్రామస్తుల వినతి**

**నగర నిజం సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల, జూన్ 04:** మండల పరిధిలోని మంబాపూర్ గ్రామంలో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించి, అధికారులు తమపై దృష్టి సారించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. ఇళ్ల స్థలాల కేటాయింపు, పల్లె ప్రకృతి వనం భూముల పరిరక్షణ, గ్రామానికి సెల్ టవర్ ఏర్పాటు వంటి పలు కీలక డిమాండ్లపై గ్రామ ప్రముఖులు, ప్రజలు గురువారం జిల్లా అధికారులను ఆశ్రయించి వినతిపత్రాలు సమర్పించారు. గ్రామానికి చెందిన 62 మంది లబ్ధిదారులకు సర్వే నంబర్–8లో ఇళ్ల స్థలాల పట్టాలు మంజూరైనప్పటికీ, అధికారులు ఇప్పటివరకు వారికి స్థలాల పొజిషన్ చూపించలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై జిల్లా అదనపు కలెక్టర్ సంగీతకు వినతిపత్రం అందజేశారు. సదరు స్థలం అటవీ భూమి అని చెబుతూ అధికారులు కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించాలంటే రెవెన్యూ, అటవీ శాఖల ఆధ్వర్యంలో సంయుక్త సర్వే నిర్వహించాలని కోరుతూ జిల్లా అటవీ శాఖ అధికారికి కూడా ప్రత్యేక వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని సర్వే నంబర్–34లో పర్యావరణ పరిరక్షణ కోసం కేటాయించిన పల్లె ప్రకృతి వనం భూములను కొందరు వ్యక్తులు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ భూములను రక్షించి, అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామంలో మొబైల్ నెట్‌వర్క్ సమస్య తీవ్రంగా ఉందని, అత్యవసర సమయాల్లో కూడా ఫోన్ సిగ్నల్ అందడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. గ్రామంలో వెంటనే బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్ ఏర్పాటు చేయాలని టెలికాం శాఖ అధికారులను కోరారు. ఎన్నో ఏళ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా తమ సమస్యలు పరిష్కారం కావడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ తలారి దయానంద్, మాజీ వార్డు సభ్యుడు యాట నాగరాజు, మద్దూరి లక్ష్మణ్ తదితర గ్రామ ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.



# ఇది కేవలం భయాన్ని సృష్టించడమే

- **తిప్పికొట్టిన బీజేపీ**
- **రాహుల్ 'ఆర్థిక సునామీ' వ్యాఖ్యలు.. భయాన్ని సృష్టించవద్దని బీజేపీ హెచ్చరిక**
- **దేశంలో ఆర్థిక సునామీ తప్పదని రాహుల్ గాంధీ హెచ్చరిక**



దేశంలో త్వరలో 'ఆర్థిక సునామీ' రాబోతోందని, ప్రభుత్వం ఎమర్జెన్సీ తరహా పరిస్థితులను ప్రకటించవచ్చని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను బీజేపీ తీవ్రంగా ఖండించింది. ఇవి కేవలం ప్రజల్లో భయాన్ని సృష్టించే ప్రయత్నాలని, భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచ సవాళ్లను తట్టుకుని పటిష్ఠంగా ఉందని స్పష్టం చేసింది. బుధవారం కాంగ్రెస్ గిరిజన విభాగం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, దేశంలో ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని, తీవ్రమైన ఆర్థిక సంక్షోభం తప్పదని హెచ్చరించారు. గతంలో ఆర్థిక ఒత్తిళ్ల నుంచి దేశాన్ని కాపాడిన వ్యవస్థలను ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. ప్రజా వ్యతిరేకతను అణచివేసేందుకు ప్రభుత్వం ఎమర్జెన్సీ విధించే అవకాశం ఉందని కూడా ఆయన వ్యాఖ్యానించారు. రాహుల్ ఆరోపణలపై బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాలవీయ సామాజిక మాధ్యమ వేదికగా స్పందించారు. రాహుల్ వ్యాఖ్యలు తప్పు మాత్రమే కాదు, ఇది కచ్చితంగా భయాన్ని వ్యాప్తి చేయడమేనని విమర్శించారు. గత దశాబ్ద కాలంలో ఆర్థిక రక్షణ వ్యవస్థలను బలోపేతం చేశామని పేర్కొన్నారు. పెరుగుతున్న విద్యుత్ వినియోగం, వాహన అమ్మకాలు, ద్రవ్యోల్బణం అదుపులో ఉండటం, భారీ విదేశీ మారక నిల్వలు వంటివి ఆర్థిక పటిష్టతకు నిదర్శనమని పేర్కొన్నారు. సునామీ 2013లో వచ్చిందని, ఇప్పుడు కాదని వ్యంగ్యంగా అన్నారు. కాంగ్రెస్ ఈ దేశంలో వినాశనాన్ని సృష్టిస్తే, బీజేపీ దృఢంగా ముందుకు సాగుతోందని అన్నారు. కేంద్రమంత్రి, జేడీ(యూ) నేత లలన్ సింగ్ స్పందిస్తూ, రాహుల్ గాంధీకి ఆయన నాయనమ్మ ఇందిరా గాంధీ విధించిన 1975 ఎమర్జెన్సీని గుర్తుచేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రజాస్వామ్యానికి కట్టుబడి ఉన్నారని తెలిపారు. రాహుల్ పదేపదే ఇలాంటి హెచ్చరికలు చేస్తూ అస్థిరత సృష్టించాలని చూస్తున్నారని పలువురు బీజేపీ నాయకులు విమర్శించారు.

# భూపతిపూర్ విద్యార్థిని అన్వితకు ఉపాధ్యాయులు, దాతల ఆర్థిక చేయూత



**రాయికల్, జూన్ 04 (నగర నిజం):** కడు పేదరికాన్ని ఎదుర్కొంటూ పదో తరగతిలో 562 మార్కులు సాధించి మొదటి జాబితాలోనే బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన తాడూరి అన్వితకు ఉపాధ్యాయులు, గ్రామ దాతలు ఆర్థిక సహాయం అందించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. చింతలూరు గ్రామానికి చెందిన అన్విత ఇటీవల తన తండ్రిని కోల్పోవడంతో కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో పడింది. ఉన్నత చదువుల కోసం బాసర ట్రిపుల్ ఐటీలో ప్రవేశం లభించినప్పటికీ, ఆర్థిక పరిస్థితులు అడ్డంకిగా మారాయి. ఈ విషయం తెలుసుకున్న ఆమె చదివిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూపతిపూర్ ఉపాధ్యాయులు, కాంప్లెక్స్ పాఠశాలల ఉపాధ్యాయులు, మల్యాల మరియు తాటిపెల్లి పాఠశాలల ఉపాధ్యాయులు కలిసి రూ.22 వేల విరాళం అందించారు. అదేవిధంగా భూపతిపూర్ గ్రామ దాతలు మరో రూ.8 వేల సహాయం చేయడంతో మొత్తం రూ.30 వేల మొత్తాన్ని గురువారం అన్వితకు అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతిభ ఉన్న విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువులకు దూరం కాకూడదని, సమాజం ఇలాంటి విద్యార్థులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భూపతిపూర్ ప్రధానోపాధ్యాయురాలు రమణి, ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య, కూరగాయల సురేష్, దాతలు రాజేంద్ర ప్రసాద్, మారంపెల్లి లక్ష్మీనారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ మామిడిపల్లి మహేష్, చింతలూరు గ్రామ సర్పంచ్ రమేష్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొన్నారు. అన్విత ఉన్నత విద్యలో మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.

# మహాలక్ష్మి పథకం జీరో టికెట్ అంశంలో ఉద్యోగాలు కోల్పోయిన కండక్టర్‌లను తిరిగి ఉద్యోగాలలోకి తీసుకోవాలి

- **టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు**

**బక్కని నర్సింహులు డిమాండ్**



**హైద్రాబాద్ జూన్ 4** మహాలక్ష్మి పథకం జీరో టికెట్ అంశంలో ఉద్యోగాలు కోల్పోయిన కండక్టర్‌లను మానవతా దృక్పథం తో తిరిగి ఉద్యోగాలలోకి తీసుకోవాలని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులుబక్కని నర్సింహులు డిమాండ్ చేశారు. గురువారం ఎన్‌టిఆర్ భవన్‌లో తెలుగుదేశం పార్టీ అనుబంధ సంస్థ టీఎన్‌టీయూసీ (తెలుగునాడు ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్)– టీఎన్‌టీయూసీకి అనుబంధ సంస్థ 'టీజీఆర్‌టీసీ కార్మికపరిషత్' లో ఆర్‌టీసీ కార్మికులు చేరడం జరిగింది. ఈ సందర్భంగా పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు తెలుగుదేశం పార్టీ కండువాను కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పొలిట్‌బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు మాట్లాడుతూ... ఆసియాలోనే అత్యద్భుతంగా హైదరాబాద్‌లోని ఎంజీబిఎస్ ఆర్‌టీసీ బస్టాండ్‌ను ఎన్‌టిఆర్ నిర్మించారు. హైదరాబాద్‌లోని ఆర్‌టీసీ క్రాస్‌రోడ్‌లో ఉన్న ఆర్‌టీసీ అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ అయిన బస్‌భవన్‌ను అత్యంత ఆధునిక సౌకర్యాలతో చంద్రబాబు గారు ముఖ్యమంత్రి హయాంలో నిర్మించారు. ఆర్‌టీసీలో కండక్టర్‌లుగా మొట్టమొదటిసారిగా మహిళలకు చంద్రబాబు గారు అవకాశం కల్పించారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ఆర్‌టీసీలో నియామకాలు జరిపి, ప్రమోషన్‌లు కల్పించి రిటైర్డ్ అయిన ఉద్యోగులకు రావాల్సిన అన్ని బకాయిలను సకాలంలో చెల్లించేవారు. ప్రస్తుత ఆర్‌టీసీలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను నియమించాలి. అలాగే ప్రమోషన్‌లను కూడా కల్పించాలి. మహాలక్ష్మి పథకంలో భాగంగా జీరో టికెట్ అంశంలో ఉద్యోగాలు కోల్పోయిన (రిమువల్) కండక్టర్‌లను మానవతా దృక్పథంతో తిరిగి వారిని ఉద్యోగాలలోకి తీసుకోవాలి. ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు ఆజ్మీరా రాజునాయక్, సూర్యదేవర లత, ఎబిఆర్ మోహన్‌రావు, జగదీష్, ఎం. శ్రీధర్, పి. వెంకటేష్, పి. శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీపీఐ నేత నర్రాగిరి కుమారుడి జన్మదిన వేడుక

- **నర్రా కళ్యాణ్ చేత కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆత్మీయులు**



**రాజేంద్రనగర్, జూన్ 4 (నగరనిజం ప్రతినిధి)** భారత కమ్యూనిస్టు పార్టీ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రాగిరి కుమారుడి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం నాడు నర్రాగిరి కుమారుడు నర్రా కళ్యాణ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని పార్టీకి చెందిన పలువురు నేతలతో పాటు ఆత్మీయులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ కు చెందిన సీపీఐ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రాగిరి కుమారుడు నర్రా




కళ్యాణ్ (9) జన్మదిన వేడుకలు వారి నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పార్టీ నేతలతో పాటు కుటుంబ సభ్యులు, ఆత్మీయుల సమక్షంలో నర్రా కళ్యాణ్ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ మేరకు ఆయన తండ్రి పార్టీ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రాగిరి దంపతులతో పాటు పార్టీ పలువురు పార్టీ నేతలు, నర్రా యాదగిరి, నర్రా జిలేబి శ్రీను, నర్రా రామారావు, నర్రా బాబు, నర్రా నరేష్, నరేష్ తదితరులు కళ్యాణ్ చేత కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ నేపథ్యంలో తన కుమారుడిని ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నేతలతో పాటు ఆత్మీయులు అందరికీ నర్రాగిరి కృతజ్ఞతలు చెప్పారు.